## సణుగుడు

2వ పేజీ తరువాయి

ఇదెక్కడి విద్దూర సాంప్రదాయం? తానేమైనా ఈ రాజ్యానికి రాజు అనుకుంటున్నాడా? లేక చవకబారు సినిమాలలో చూపించినట్లు రౌడీ అవతారంతో ఎవరి గొంతునైనా నులమగలననుకుంటు న్నాడా?

'జమీన్‌రైతు'కు, అధికారంలోకి వచ్చి పోయే రాజకీయవాదులకు ఇటువంటి ఘర్షణ ఎప్పుడూ వుండేదే. అయితే తమ మీద విమర్శలు వ్రాసినందుకు ఎసి సుబ్బారెడ్డి నుంచి నిన్నమొన్నటి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి వరకు నేతలందరూ అలిగేవారు, ఆగ్రహించేవారే తప్ప; ఇట్లా రౌడీతనంతో బెదరింపులకు దిగడం ఎప్పుడూ జరగలేదు. దౌర్జన్యాలు చేసి, దుర్మార్గాలకు పాల్పడి పత్రికలను తమ దారికి తెచ్చుకోవాలన్న దురహంకారంతో వ్యవహరించలేదు. ఇపుడా పుణ్యం కట్టుకుంటున్నాడు వివేకానందరెడ్డి.

పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగనట్లే, ఇటువంటి వీధిరౌడీలు, చవకబారు జులాయిల బెదరింపులకు బెదరిపోయే ధీరువు కాదు 'జమీన్‌రైతు'. పాఠకుల విశ్వాసం మాకున్నంత వరకు; నిఖార్సైన వార్తలు, నిర్మొగమాటపు వ్యాఖ్యలతో మేము దాన్ని నిలుపుకున్నంత వరకు ఇటువంటి చచ్చుపుచ్చు బెదరింపులకు జడవవలసిన అగత్యం మాకు లేదు; రాదు కూడా. 'జమీన్ రైతు' పత్రికను సర్వనాశనం చేయడానికి గతంలో చాలా మంది ఎంతో ప్రయత్నం చేశారు. కాలగమనంలో వారే రాజకీయంగా శంకరగిరి మాన్యాలు పట్టిపోయారు. ఆ చరిత్ర ఆయనకు తెలియకుంటే, తెలుసుకోవడం మంచిది.

## కంభం

5వ పేజీ తరువాయి

చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన సోదరుడు ఎం.రాజగోపాల్‌రెడ్డి కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. రాజమోహన్‌రెడ్డి 12వతేది వాకాడులో నేదురుమల్లి జనార్ధనరెడ్డి నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

### రైతు చైతన్య యాత్రలు వెలవెల

చేసే పనిలో చిత్తశుద్ధి లేకుంటే ఫలితం కూడా అలాగే వుంటుందని రైతు చైతన్య యాత్రలు నిరూపించాయి. ఉదయగిరి వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఎడిఎ జి.శివన్నారాయణ ఆధ్వర్యంలో ఆయా మండలాల వ్యవసాయాధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే అధికారులందరూ ఇటీవలే ఇక్కడ బాధ్యతలు చేపట్టిన వారు కావటంతో కనీసం చైతన్యయాత్రలకు వారు రైతుల్ని సమీకరించలేక పోయారు. మొక్కుబడిగా గ్రామాలు తిరిగి కార్యక్రమం జరిగిందని చేతులు దులుపుకోవటం తప్ప సాధించింది శూన్యమనాలి. ప్రభుత్వ కార్యక్రమాలను చేపట్టేటప్పుడు జిల్లా వున్నతాధికారుల పర్యవేక్షణ వుంటేనే ఫలితాలు కొంతైనా ప్రజలకందుతాయి.

### కోదూరు - ఈదూరు చెరువుకు నీరొదలాలి

జాఫర్‌సాహెబ్ కెనాల్ క్రింద ఎడగారు సాగుకు అనుకూలంగా కోదూరు - ఈదూరు ఆయకట్టుకు నీరు పూర్తిగా అందించాలని రైతులు, ఇరిగేషన్ అధికార్లను కోరుతున్నారు. కేవలం పల్లాపు తూములు 3, 4, 5, 7, 8 పరిధిలోని రైతులకు నీరిస్తామని అధికార్లు చెప్పడంతో మిగిలిన కాలువల క్రింద గల రైతుల పరిస్థితిని గూర్చి ప్రశ్నిస్తున్నారు. ఈ చెరువు ఆయకట్టు క్రింద గల రైతాంగానికి నీరు అందించేందుకు సర్వేపల్లి చెరువును నీటితో నింపాలంటున్నారు. కేవలం కాలువలకు నీరు వదలడంతో పాటు జాఫర్ సాహెబ్ కాలువ క్రింద గల అక్రమ విద్యుత్తు మోటార్లను తొలగించి పర్యవేక్షణ వుండాలంటున్నారు. ఈ విషయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి చొరవ చూపాలని కోరుతున్నారు.

### పల్లెల్లో శ్రీరామనవమి సంబరాలు

ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి, పంటలు సమృద్ధిగా పండటంతో ఉదయగిరి పల్లెల్లో అనాదిగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. రికార్డు డ్యాన్సులు, గ్రూపు డ్యాన్సులను పోలీసులు అనుమతించక పోవడంతో డ్యాన్స్ బేబీ డ్యాన్సులు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతోనే తిరునాళ్లు పూర్తి కానిచ్చారు. గ్రామాల్లో అనధికార పరిపాలనను స్ఫురణకు తెచ్చే వేలం పాటలు కూడా ఈ పండుగ సందర్భంగా జరిపారు. ధాన్యాల అమ్మకంపై రుసుము, గ్రామనత్తం ఆస్తులపై హక్కులపై ఆయా గ్రామాల్లో వేలం పాటలు పెట్టి తద్వారా వచ్చే ఆదాయంతో తిరునాళ్లు జరపడం ఆనవాయితీ. అయితే మర్రిపాడు మండలంలో పొగాకు రైతు అధికారికంగా పండించే ఉత్తర్వులకు పోటీగా అనధికారికంగా నిర్వహించే ఎండు పొగాకు కొనుగోళ్ల హక్కుకు కూడా వేలం నిర్వహించి కొన్ని గ్రామాల రైతులు కొత్త సాంప్రదాయం నెలకొల్పారు.

## ఏం కావాలన్నా

12వ పేజీ తరువాయి

కావాలన్నా మేము కలిసి కృషి చేస్తాము. అసాధ్యం అన్నది సుసాధ్యం చేసి, నెల్లూరు తడాఖా అంటే ఏమిటో చూపిస్తాము. నెల్లూరుకు ఏమి కావాలన్నా అడగండి; ఢిల్లీ ప్రభుత్వంలో మీకే పని వున్నా చెప్పండి; చేసి పెడతాడు... అన్నాడు సుబ్బరామరెడ్డి. నగరానికి చెందిన పలువురు అభిమానులు, బంధువులు ఆయన్ను దుశ్శాలువలు, పూల మాలలతో ముంచెత్తారు.

అనంతరం నెల్లూరు సంస్కారం మూర్తీభవించిన పెద్ద మనిషి, దొడ్ల కుటుంబీకుడు, స్నేహపాత్రుడు దొడ్ల శేషారెడ్డి సుబ్బరామరెడ్డికి ఆహ్లాదకర వాతావరణంలో చక్కటి విందు భోజనం వడ్డించారు.



నెల్లూరు హెల్త్ సొసైటీ నేతృత్వంలో సుందరయ్య కాలనీలో శిశు పోషణాలయం ప్రారంభోత్సవంలో రక్తదాత సుకుమార్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షురాలు జి.వెంకటలక్ష్మి వున్నారు.



Registered : RN 1156/57
No. PLG/NL/9-8/06


# నెల్లూరుకు ఏంకావాలన్నా చేస్తా!



కేంద్రమంత్రిగా నెల్లూరుకు మొదటి సారి వచ్చిన తిక్కవరపు సుబ్బరామరెడ్డికి పౌర సన్మానం జరిపించింది నగర పురపాలక సంస్థ. నెల్లూరు మునిసిపాలిటీ స్థాయి




నుంచి కార్పొరేషన్‌గా ఎదిగిన తర్వాత తొలి పౌర సన్మానం అందుకున్నవాడిగా చరిత్రలో నిలిచి పోతాడు సుబ్బరామరెడ్డి.

వాకాడులో నేదురుమల్లి జనార్ధన రెడ్డి నిర్వహించిన చెన్నకేశవ స్వామి దే స్థానం కుంభాభిషేకంలో టిటిడి బోర్డు ఛైర్మన్ హోదాలో పాల్గొనడానికి వచ్చారాయన. ఆ అవకాశాన్ని వాడుకుని, ఆయనకు ఈ సన్మాన కార్యక్రమం తలపెట్టారు ఆనం సోదరులు. దాన్ని కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో, పురప్రముఖులందరి సమక్షంలో జరిపి వుంటే బాగుండేది. కానీ ఏ పదవీ తమ ఇంటి గడప దాటకుండా చూసుకోవడం; ఏ సభ అయినా తమ ఇంటి ముంగిటే నిర్వహించడం వారికి అలవాటు. దానితో, గౌరవప్రదంగా జరగవలసిన ఈ సన్మాన కార్యక్రమం సాదాసీదా రాజకీయ సభ వలె, సినిమా జనంతో జరిగిపోయింది.

నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షత వహించారు. పౌర సన్మానం అంటే కార్పొరేషన్ మేయర్‌ను ముందు నిలబెట్టి, ఆమె చేత తాళం చెవి వంటి స్మారక చిహ్నం ఇప్పించడం సాంప్రదాయం. భానుశ్రీ మేయర్ అయి వుంటే అదే జరిగి వుండేది; కానీ పులిమి శైలజ ఆ పదవిలో వుండడంతో ఆమెను వేదిక మీద ఒక మూల కూర్చోబెట్టేశారు. దేవాదాయ మంత్రి జెసి దివాకరరెడ్డి, మరొక కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జెకె రెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాగుంట పార్వతమ్మ, ఆదాల ప్రభాకరరెడ్డి, ఎమ్పీలు మేకపాటి రాజమోహనరెడ్డి, మాగుంట

## సుబ్బరామిరెడ్డి వాగ్దానం

శ్రీనివాసులురెడ్డి, జెడి శీలం, జిప ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, పివి ప్రసన్నరెడ్డి తదితరులంతా హాజరైనారు. మరొక విశిష్ట అతిథి – జివికె. పారిశ్రామికంగా రాష్ట్రం ఎల్లలు దాటి, దేశమంతటా తన సామ్రాజ్యాన్ని విస్తరించిన జివికెకి, నెల్లూరు అంటే మాత్రం ఎనలేని అభిమానం. నెల్లూరులో కార్యక్రమాలంటే, వేల కోట్ల వ్యాపార వ్యవహారాలను ప్రక్కన పెట్టి, వాలిపోతారు. అందులోను సుబ్బరామరెడ్డి ఆయన స్వంత మనిషి. ఢిల్లీలో అందలం ఎక్కిన తన కుటుంబ సభ్యుడిని తాము పుట్టిన ఊరులో సత్కరిస్తుంటే రాకుండా వుండలేరు గదా?

సుబ్బరామరెడ్డి ప్రసంగం ఉద్వేగ భరితంగా సాగింది. నెల్లూరులో సైకిల్ తొక్కుతూ తిరిగిన రోజులు గుర్తుకు వస్తున్నాయి. ఆనాటి మిత్రులందరూ జ్ఞాపకం వస్తున్నారు. అధికారం, ఐశ్వర్యం అశాశ్వతం; ప్రజాభిమానం మాత్రమే శాశ్వతం. అందువల్లనే ఎసి సుబ్బారెడ్డిని ఇంతకాలం గుర్తుపెట్టుకున్నారు నెల్లూరు జిల్లా ప్రజలు. అధికారం చేతికి అందగానే కొందరికి నరాలు బిగుసుక పోతాయి; నేను అటువంటిని కాదు. ఐశ్వర్యం, అధికారం ఇచ్చినప్పుడు మనిషి ఎలా వుంటాడు అని భగవంతుడు పెట్టే పరీక్షలో నెగ్గాలన్నది నా కోరిక. నెల్లూరు జిల్లాకు దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వుంది. ఇక్కడ నుంచి నవరత్నాల వంటి తొమ్మిది మందిమి పార్లమెంటు సభ్యులుగా వున్నాము. నెల్లూరు కీర్తి ప్రతిష్టలు పెంచడానికి ఏమి

తొరవ 7వ పేజీలో


## ద్వితీయ వర్ధంతి

### కాలగమనం కూడా... మాన్పలేని...

కాలం కరిగి నీరవుతున్నా...
మా హృదయ ఫలకాలపై చెక్కిన
సజీవ శిల్పం మీ రూపం...

కాలగమనం కూడా మాన్పలేని గాయమిది.
మీరు చూపిన ప్రేమ, ఆప్యాయతలను
ఆశయాలను మననం చేసుకుంటూ...

అశ్రునయనాలతో... శ్రద్ధాంజలి ఘటిస్తూ...



శ్రీ సోమిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

అమ్మ
సోమిరెడ్డి హైమావతమ్మ

భార్య
సోమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కుమారుడు: సోమిరెడ్డి అర్జున్‌రెడ్డి

కుమార్తె - అల్లుడు - మనుమరాలు
నీలిమారెడ్డి - లేబూరు వంశీరెడ్డి - శివాని